MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments


Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 12-12-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# వణికిస్తున్న చలి



ఈశాన్య గాలుల ప్రభావంతో గ్రేటర్‌లో ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే కిందకు పడిపోతున్నాయి. దీంతో నగరవాసులను చలి వణికిస్తున్నది. బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు నగరంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 12.2 డిగ్రీలు, గరిష్ఠ ఉష్ణోగ్రతలు 29.6 డిగ్రీలు, గాలిలో తేమ 30శాతంగా నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా రాగల మరో మూడు నాలుగు రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పడిపోయి, చలి తీవ్రత పెరిగే అవకాశాలున్నట్లు అధికారులు హెచ్చరించారు.




2లో

## ప్రలోభ పెట్టడం నేరం..

# ప్రలోభాలకు గురికావడం నేరం

- సర్వ సాధారణంగా మారిన ఓటుకు నోటు
- ప్రచారంలో ప్రధాన ఇంధనంగా మద్యం




# పంచాయతీ ఎన్నికల్లో 'నోటా'కు ఎక్కువ ఓట్లొస్తే?

- ఎన్నిక ఫలితాన్ని రద్దు చేసి, మళ్లీ పోలింగ్ నిర్వహించాలా?
- బరిలో నిలిచిన మిగతా అభ్యర్థుల పరిస్థితేంటి?

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి**

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నచ్చకపోతే నోటా (నన్? ఆఫ్? ది ఎబో)కు ఓటు వేయవచ్చు. గతం ఇది కేవలం శాసనసభ, పార్లమెంటు ఎన్నికల్లో మాత్రమే వినియోగించారు. కాగా ఈ పద్ధతిని తాజాగా పంచాయతీ ఎన్నికల్లోనూ ప్రవేశపెట్టారు. ఈ విధానంలో అభ్యర్థులను ఎన్నుకునే క్రమంలో బరిలో నిలిచిన అభ్యర్థుల కన్నా ఎక్కువ ఓట్లు నమోదయినప్పటికీ ఎన్నిక రద్దయ్యే అవకాశం లేదు. ప్రస్తుతం ఎన్నికల నిబంధనల ప్రకారం నోటాకు ఎక్కువ ఓట్లు వచ్చినా రెండో స్థానంలో ఉన్న అభ్యర్థినే విజేతగా ప్రకటిస్తారు. కాగా నోటాకు అత్యధికంగా ఓట్లు వస్తే ఆ ఎన్నిక ఫలితాన్ని రద్దు చేసి, మళ్లీ పోలింగ్ నిర్వహించాలని గతంలో సుప్రీంకోర్టులో ఓ పిటిషన్? దాఖలయ్యింది. దానిలో నోటా కన్నా తక్కువ ఓట్లు సాధించిన అభ్యర్థులను తదుపరి అయిదేళ్ల పాటు అన్ని ఎన్నికల్లో పోటీ చేయకుండా చూసేలా నిబంధనలు రూపొందించాలని పిటిషన్?లో పేర్కొన్నారు. అయితే ఈ అంశాన్ని పరిశీలించిన కోర్టు ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. అయినా ఇప్పటివరకు సదరు అంశాలపై ఎన్నికల సంఘం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.



**రాయిగూడ గ్రామ పంచాయ తీ ఏకగ్రీవ సర్పంచ్ పెందూర్ లక్ష్మణ్ రావుని సన్మా నించిన రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, కమిషన్ స భ్యురాలు కుస్రం నీలాదేవి**

**సిరికొండ, (క్రైమ్ మిర్రర్):** సిరికొండ మండలంలోని రా యిగూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా పేందూర్ లక్ష్మణ్ రావు ని గ్రామస్తులు ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని దుర్గ నగర్ కాలనీ లో రాష్ట్ర ఎ స్సి,ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి నివాసంలో మ ర్యాద పూర్వకంగా పెందూర్ ల క్ష్మణ్ రావు, గ్రామస్థులు కలిశా రు. ఈ సందర్భంగా సర్పంచ్ పేందూర్ లక్ష్మణ్ రావు ను, గ్రామస్తులను శాలువ కప్పి ఘ నంగా సన్మానించి తన సొంత గ్రామంలో ఏకగ్రీవంగా సర్పంచ్ ఎన్నుకున్నందుకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కా ర్యక్రమంలో మాజీ సర్పంచ్ జు గ్నక్ కృష్ణ, గ్రామ పటేల్ పంద్రం హన్మంత్ రావు, సిడం మదన్, మహాజన్, జంగు బాపు, ఆత్రం హన్మంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

**సారంగాపూర్, (క్రైమ్ మిర్రర్):** మండలం లోని చించోలి(బి) గ్రామానికి చెందిన దేవత రాజేందర్(30)బుధవారం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు రాజేందర్ బుధవారం రాత్రి పని అవసర నిమిత్తం టి.ఎస్ 18 సి 4891 నెంబర్ గల ద్విచక్రవాహన పై ధనిగ్రామానికి వెళ్లి స్వగ్రానికి తిరిగి వస్తుండగా ధని శిబిరంలో మూల మలుపు వద్ద అడవి పంది అడ్డురాగ ప్రమాదం జరిగింది. వాహనం పైనుండి కింద పడి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి.స్థానికు చూసి కుటుంబీకులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే గాయపడ్డ వ్యక్తిని కారులో నిర్మల్ జిల్లా ఆసుపత్రికి తరలించగా గురువారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతుడు ఆర్మూర్ లో రైల్వేస్ లో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్నారు.మృతునికి భార్య రంజిత,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.మృతుని తండ్రి ప్రేమసాగర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

# ప్రలోభ పెట్టడం నేరం..

# ప్రలోభాలకు గురికావడం నేరం

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** పంచాయతీ ఎన్నికల్లో మద్యం ప్రధాన ఇంధనంగా మారింది. ఇంటింటి ప్రచారంతో అలసి సొలసిన మద్దతుదారులకు, పార్టీ కార్యకర్తలకు మందుతోనే స్వాంతన లభిస్తుందని భావిస్తున్నారు. ఎన్నికల వేళ చీప్ లిక్కర్, బ్రాంది, విస్కీ, కల్లు పంపిణీ చేసి ఓటర్లను మత్తులో ముంచేందుకు అభ్యర్థులు సిద్ధమయ్యారు. ఇప్పటికే మందు విక్రయాలు బాగా పెరిగి పల్లెలు మత్తులో జోగుతున్నాయి. ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థులు.. ఓటర్లకు డబ్బులు ఆశ చూపడం, మద్యం బాటిళ్లు ఇవ్వడంతో పాటు వస్త్రాలు, బహుమతులు ఇచ్చి ఓటు అడగటం నేరం. ఎన్నికల సమయంలో ఇటువంటివి జరుగుతున్నట్లు ఎన్నికల అధికారుల దృష్టికి వచ్చినపుడు విచారణ చేపడతారు. ఒకవేళ నేరం రుజువు అయితే సెక్షన్ 171బీ కింద ఏడాది పాటు జై లు, జరిమానా విధిస్తారు. అభ్యర్థులతో పాటు ఓటు కోసం డబ్బులు తీసుకున్న వారికీ శిక్ష విధించవచ్చు. ఎన్నికల సమయంలో అభ్యర్థుల తరుఫున ఎవరైనా ఇలాంటి వాటికి పాల్పడితే చర్యలు తప్పవు.

# సిసిఐ సాధనకై మళ్లీ ఢిల్లీ మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్ బ్యూరో, (క్రైమ్ మిర్రర్):** మాజీ మంత్రి జోగు రామన్న ఓట్ల కోసం ఎన్నికల్లో స్థానిక ఎ మ్మెల్యే సంవత్సరానికి 5000 ఉద్యోగాలు. ప్రస్తుతం ఎన్ని భ ర్తీ చేశారుతేల్చాలి. కేంద్ర మం త్రి హామీని గుర్తుచేస్తూ సీసీఐ పునర్ ప్రారంభం దిశగా జనవ రిలో మళ్లీ ఢిల్లీ పర్యటన ఉం డే కోసం ఎస్తుందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు.యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, యువతలో నైపుణ్యాలను పెంచేలా ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ మాజీమంత్రి, బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు కోవ రవి నేతృత్వంలో బీజేపీ పార్టీకి చెందిన పలువురు యువకులు పార్టీలో చేరగా... వారికి గులాబి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ మేరకు మాజీమంత్రి జోగురామన్న మాట్లాడుతూ... బి ఆర్ఎస్ ప్రభుత్వంలో యువతకు ఉపాధి కల్పించే దిశగా ఐటి పరిశ్రమతో ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే ఇంజనీరింగ్ కాలేజ్ తో పాటు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, రేణుక సిమెంట్, ఇంజనీరింగ్ కాలేజ్ పై



స్థానిక ఎంపీ ఎమ్మెల్యేలు దృష్టి సారించకపోవడం యువత భవిష్యత్తును అంధకారం చేయడమే అవుతుందన్నారు. యువకులు పట్టాలు పొంది వేలాది సంఖ్యలో యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. వారిలో నైపుణ్యాల ను పెంచే దిశగా కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. %ఎఎఊ% పునః ప్రారంభం విషయమై జనవరిలో ఢిల్లీ కి వెళ్లి కేంద్ర మంత్రులను కలుస్తామని పేర్కొన్నారు. యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమయిందని అన్నారు. తమ వంతుగా జోగు ఫౌండేషన్ ద్వార నైపుణ్య శిక్షణను అందించే దిశగా కృషి చేస్తామని వెల్లడించారు. యువకులు స్వంత కాళ్ళపై నిలబడేలా వారికి తగు శిక్షణను అందిస్తే సత్ఫలితాలు సాధిస్తారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పార్లమెంట్ పరిధి లో విద్యా వసతుల అభివృద్ధికి కేంద్రం చర్యలు తీసుకోవాలి

**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ**



**మంచిర్యాల , (క్రైమ్ మిర్రర్):** పెద్దపల్లి పార్లమెంట్ పరిధి లో విద్యా వసతుల అభివృద్ధికి కేంద్రం వెంటనే చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ కోరారు. పార్లమెంటులో జరిగిన సమావేశంలో గురువారం ఎంపీ మాట్లాడుతూ, తమ ప్రాంతంలో ఎస్సి , ఎస్టి పిల్లల విద్యా పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఏ అనేది విద్య హక్కు అని, అమలులో ప్రస్తుతం వెలవెలబో తున్నదని, పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నారు, కాగితాలపై విద్య ఉచితంగా ఉందని చెప్పినా, పెద్దపల్లి తో సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో విద్య అందుబాటులో లేదని, చిన్నారులు పాఠశాలకు చేరుకోవడానికి కిలోమీటర్ల దూరం నడవాల్సి వస్తోందని, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని, ప్రభుత్వ హాస్టళ్లు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని తెలిపారు. నవోదయ, ఎకలవ్య, కేంద్రియ విద్యాలయ, సైనిక్ స్కూల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ నియోజకవర్గానికి నవోదయ పాఠశాలను కోరినప్పటికీ, పొరుగు నియోజకవర్గానికి చెందిన విపక్ష ఎంపీ దానిని తమ ప్రాంతానికి తరలించారని మండిపడ్డారు. ఇలాంటి పక్షపాత నిర్ణయాలు విద్యా అవకాశాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయని, ధర్మపురి ప్రాంతానికి నావోదయ పాఠశాలను తక్షణం ఆమోదించాలన్నారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల అభివృద్ధికి ఒక ఎకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, ఒక కేంద్రియ విద్యాలయ్, ఒక సైనిక్ స్కూల్ మంజూరు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. విద్యే సమానతకు దారి అంబేద్కర్ ఉదాహరణ అని, విద్య దేశంలో అతిపెద్ద సమానతను తీసుకొచ్చే శక్తి. విద్యతోనే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవితం మారిందని, అదే అవకాశం పెద్దపల్లి లో నీ ప్రతి ఎస్సి, ఎస్టి పిల్లలకు కూడా దక్కాలని ఎంపీ అన్నారు. తమ ప్రాంతంలో విద్యా మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్రం తక్షణమే నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తు , ఇది తన బాధ్యత, పోరాటం, టం వాగ్దానం అన్నారు .

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకల్లో మనోవికాస్ స్కూల్ విద్యార్థుల ఆటల పోటీలు.

**మందమర్రి, (క్రైమ్ మిర్రర్):** మందమర్రి ఏరియా స్థానిక సింగరేణి హై స్కూల్ గ్రౌండ్‌లో, డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, మనోవికాస్ స్కూల్ విద్యార్థులు వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు డిసెంబర్ 11, 2025న ప్రధానోత్సవ కార్యక్రమంలో పంపిణీ చేయబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, మందమర్రి ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ, హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ, అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఇలాంటి పిల్లలతో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. ఇక్కడ ఉపాధ్యాయులు పిల్లలకు ఎంత శ్రద్ధతో పాఠాలు, శిక్షణలు ఇస్తున్నారు, అది ప్రశంసనీయం,అని అభిప్రాయపడ్డారు. అయితే, దివ్యాంగులలో ప్రత్యేకమైన శక్తులు దాగి ఉండొచ్చని, వాటిని వెలికితీసి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఎన్. రాధాకృష్ణ, సూచించారు. అలాగే, మనోవికాస్ స్కూల్ విద్యార్థులకు సింగరేణి ఉద్యోగులు కూడా ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరిస్తున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆటల పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడం తర్వాత, మనోవికాస్ విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని మర్చిపోలేని రీతిలో అలరించాయి.ఈ కార్యక్రమంలో ఏఐటియస్ఐ స్ట్రక్చర్ కమిటీ సభ్యులు సి.వి. రమణ, డీజీఎం (పర్సనల్) సి. హెచ్. అశోక్, సీనియర్ పిఓ శంకర్, టి. సురేఖ(మనోవికాస్ స్పెషల్ స్కూల్ ఇంచార్జ్), శ్రీ టి. రాజలింగు (పేరెంట్స్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ మందమర్రి), తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం దివ్యాంగుల విద్య, ప్రోత్సాహం,సమాజంలో సమానత్వాన్ని పరిగణలోకి తీసుకున్న ఒక విశేష సందర్భంగా నిలిచింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు మేలు జరిగేలా విద్యా, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ తో కాంగ్రెస్ పార్టీకి మరింత ఆదరణ**

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**



**కూకట్ పల్లి, డిసెంబర్ 11 (క్రైమ్ మిర్రర్) :** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక లో పార్టీ గెలుపు, గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ అనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ మరింత పెరుగుతోందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. జిహెచ్ఎంసి ఎన్నికల్లో నియోజకవర్గ పరిధిలోని 15 డివిజన్లను కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రేటర్ పరిధిలోని డివిజన్ల పునర్విభజన నేపథ్యంలో వాటి పేర్ల మార్పుపై, నైసర్గిక స్వరూప%శీ% మార్పుపై అయన గురువారం కూకట్ పల్లి నియోజవర్గ పార్టీ కార్యాలయం హేమదుర్గా భవన్లో బ్లాక్ డివిజన్ అధ్యక్షులు ఎన్ ఎస్ యు ఐ మహిళా విభాగం నాయకురాళ్లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఆయా డివిజన్ లో పార్టీ నాయకుల అభిప్రాయాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. కాగా డివిజన్ పేర్లను నైసర్గిక స్వరూపాన్ని మార్చాల్సిన అవసరం లేదన్న అభిప్రాయం మెజార్టీ నాయకుల నుండి వెలువడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని పేద ప్రజలకు మేలు జరిగేలా విద్యా, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పాలన పరుగులు పెడుతుంది అన్నారు. డివిజన్ల గెలుపు కోసం కార్యకర్తలు నాయకులు ఈరోజు నుంచే పని ప్రారంభించాలని రమేష్ సూచించారు. నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అద్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, సేవ్ దళ్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గ్రాండ్ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్



**కూకట్ పల్లి, డిసెంబర్ 11 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజక వర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రాహిల్స్ కాలనీలోని జెరూసలేం ప్రేయర్ చర్చ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి అత్యంత ఘనంగా నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ హాజరై క్రిస్టియన్ సోదరులతో కలిసి వేడుకలలో పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా చిన్నారులు పాటలు, డాన్సలతో ఎంతో అందంగా నృత్య ప్రదర్శనలు ఇచ్చి అలరించారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ డివిజన్ లో ఉన్న క్రైస్తవ సోదర సోదరీమణులు అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసారు. కార్యక్రమంలో పాస్టర్ రెవ.ఎం.రాజు, మమతారాజ్, దాతి రమేష్, నిరంజన్, సంగారెడ్డి, సూరిబాబు, భారత్ గౌడ్, శ్యామ్, శ్రీను, పాల్గొన్నారు.

# డివిజన్ల విభజన సమతుల్యంగా జరగలేదు

**అభివృద్ధికి ఆటంకాలు కలుగుతాయి... మరోమారు సమీక్షించి డివిజన్ల విభజన చేయాలి**

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, డిసెంబర్ 11 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో డివిజన్ల విభజన సమతుల్యంగా లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం నియోజకవర్గం కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు తో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. జిహెచ్ఎంసి డివిజన్ లు 300 కావడంతో కూకట్ పల్లి నియోజకవర్గం లోని డివిజన్ల విభజన సమతుల్యంగా జరగలేదని అంతేకాకుండా నియోజకవర్గానికి సంబంధించిన ఓటర్లు, పరిధులు వేరే నియోజకవర్గానికి చేరడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ విధంగా జరగడం వల్ల అభివృద్ధి విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటామని అందువల్ల ఏ నియోజకవర్గానికి సంబంధించి ఆ కార్పొరేషన్లు పక్క నియోజకవర్గంలోకి వెళ్లకుండా సమతుల్యంగా చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లతో చర్చించి సిఫార్సులు ఏమన్నా ఉంటే ప్రభుత్వానికి సమర్పించే విధంగా చర్యలు తీసుకుందామని నిర్ణయించారు. ఒక కుకట్ పల్లి నియోజకవర్గంలోనే కాకుండా మిగతా అన్ని ప్రదేశాల్లో కూడా ఈ విధంగానే డివిజన్లు విభజించడం వల్ల రాబోయే రోజుల్లో అభివృద్ధికి ఆ టంకాలు కలుగుతాయని మరొకసారి సమీక్షించి డివిజన్లు సమతుల్యంగా విభజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, సభియా గౌసిద్దీన్, పగుడాల శిరీష బాబురావు, మందడి శ్రీనివాసరావు, మహేశ్వరి శ్రీహరి, మాజీ కార్పొరేటర్లు తుము శ్రావణ్ కుమార్, పగు డాల బాబురావు, డివిజన్ అధ్యక్షులు, సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.



# ఆశీర్వదించండి దీవించండి అభివృద్ధి చేసి చూపిస్తాడు

**-ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజుపల్లీ గ్రామంలో గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రసంగించారు.సమగ్రాభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. పంచాయతీ ఎన్నికల ప్రచారంలో బాగంగా గ్రామాలలోని బొడిగే నరసింహ సర్పంచ్ అభ్యర్థితో కలిసి మాట్లాడుతూ,పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల,సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతులకు సాగు నీటి కాల్వల అభివృద్ధి,అలాగే లింగరాజు పల్లి నుండి పొద్దుటూరు వరకు రోడ్డు నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపడతామన్నారు. వలిగొండ లింగరాజు పల్లి రోడ్డుకు నిధులు కేటాయించ మన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అండతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చని,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బొడిగె నరసింహ ఉంగరం గుర్తుపై ఓటు వేసి దీవించి ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# బలరాం నగర్ డివిజన్ ని నేరెడ్మేట్ గా పేరు మార్చాలి

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** జిహెచ్ఎంసి పునర్విభజనలో ఇంత ముందుకున్న మల్కాజిగిరి డివిజన్ ను రెండు భాగాలుగా విభజించి ఒక డివిజన్ కు బలరాం నగర్ మరొక డివిజన్ కు సఫిల్గుడా పేరు ఇచ్చిన విషయం తెలిసిందే. డివిజన్ పేరు పై నేరెడ్మెట్ స్థానికులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలరాం నగర్ అనే పేరును తొలగించి నేరెడ్మెట్ డివిజన్ గా మార్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నేరేడ్మెట్ వాసులకు రాబోయే జిహెచ్ఎంసి ఎలక్షన్లో టికెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎం.బాలలింగం,చాకో,పీ.బీ.సుందర్ యాదవ్, తుపాకుల జనార్దన్,గంగాధరి కృష్ణ,జీ. శ్రీనివాస్ యాదవ్, ఎలిమెల ప్రశాంత్, యోదవ్,ఎనిమళ.గణేష్,బళ్లారి అశోక్, జంగిలి శివకుమార్, ఖసానాది శంకర్,తుపాకుల కోటేశ్వర్, టి.మురళీ గౌడ్, కటికల నరేష్,ఈ.నందు యాదవ్, ఏ.ఎల్.లక్ష్మీపతి,మోర శ్రికాంత్, పీ.ఈశ్వర్ యాదవ్,బీ.ఈశ్వర్ గౌడ్, జీ.రమేష్,ఏ.రాజు, పీ.శ్రీసైలం,ఎస్.రాజ్ గౌడ్, సూరి, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ సర్పంచులు గా సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి




## సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా

**చౌటుప్పల్.డిసెంబర్ 11. క్రైమ్ మిర్రర్ :** జరగబోయే స్థానిక ఎన్నికలలో గ్రామ సర్పంచులుగా సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా కోరారు. గురువారం చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... చౌటుప్పల్ మండలంలో చిన్న కొండూరు, మందోల్లగూడెం ,నేలపట్ల, పంతంగి ,గ్రామాల సర్పంచ్ అభ్యర్థులుగా సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు . గతంలో సిపిఎం పార్టీ ఎంపీటీసీలుగా, సర్పంచ్లుగా గెలిచిన గ్రామాలలో అభివృద్ధి పరంగా నిస్వార్థంగా, అవినీతి రహితంగా, అభివృద్ధిని చేసి ఉత్తమ గ్రామాలుగా చేసిన ఘనత సిపిఎం పార్టీ అభ్యర్థులకు మాత్రమే దక్కిందని అన్నారు. చౌటుప్పల్ మండలంలో సిపిఎం పార్టీ పోటీ చేస్తున్నటువంటి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి గ్రామాల అభివృద్ధికి దోహదపడాలని కోరారు. సర్పంచ్ ఎలక్షన్ లో డబ్బుకు, మద్యానికి ఓటర్లు లొంగకుండా నీతి, నిజాయితీ గల స్థానికంగా ఉంటూ స్థానిక సమస్యల మీద పోరాడి సాధించే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, బండారు నరసింహ, దండా అరుణ్ కుమార్, ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, ఉష్కాగుల శ్రీను, బొడ్డు అంజిరెడ్డి, తూర్పునూరు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## క్రిస్మస్ పర్వదినాన్ని శాంతియుతంగా జరుపుకోవాలి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** క్రిస్మస్ పర్వదినాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాజధాని పాస్టర్ ఫెలోషిప్స్ ఆధ్వర్యంలో గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో జ్యోతి నగర్ కమ్యూనిటీ హాల్లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ తో కలిసి పాల్గొని ఇంకా రాలే క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, భైరు అనిల్ బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బాలాజీ నగర్, హౌసింగ్ బోర్డ్ కాలనీలలో టి ఎస్ ఆర్ టి సి బస్సు సర్వీసులు ప్రారంభం



**కూకట్ పల్లి, డిసెంబర్ 11 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్, హౌసింగ్ బోర్డు కాలనీ నుండి గురువారం టీఎస్ ఆర్టీసీ కూకట్ పల్లి బస్ డిపో నూతన బస్సు సర్వీసులు డిపో మేనేజర్ హరి, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత తో కలసి కాలనీ ప్రెసిడెంట్ సాధు ప్రతాప్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ చంద్ర రెడ్డి, జనరల్ సెక్రటరీ రామరాజు, ట్రెజరర్ ఉదయకుమార్, అర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ మూర్తి, వెల్ఫేర్ బోర్డు సభ్యులు శ్రీనివాస్, జనరల్ ఏడీసీ రఘువీర్ బస్ సర్వీసులను ప్రాంభించారు. ఈ బస్ సర్వీస్లు బాలాజీ నగర్ నుండి మెహదీపట్నం, కోటి, గచ్చిబౌలి, సికింద్రాబాద్ వరకు రూట్స్ లో అందుబాటులో ఉంటాయి అని కాలనీ వాసులు సేవలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిక

### -ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. స్థానిక భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో గంగాధరి రాములు,మామిళ్ల రత్తయ్య,పోలేపాక బిక్షపతి,పోలేపాక శ్రీశైలం,ఎల్లంకి పాండు,బల్లెపు కృష్ణ, పోలేపాక కొండల్, పోలేపాక గణేష్, మామిళ్ళ కిరణ్ కుమార్,పోలేపాక సందీప్,పోలేపాక కమలాకర్,పోలేపాక పూజ,పోలేపాక దివ్య,పోలేపాక వజ్రమ్మ,సుమారు 20 మంది కార్యకర్తలు నాయకులు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలో చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కుంభం వెంకట పాపిరెడ్డి తండ్రి కీర్తిశేషులు మాజీ సర్పంచ్ కుంభం రమణారెడ్డి గతంలో గ్రామంలో చేసిన సేవలను ఆకర్షితులై ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని వారన్నారు. చేరిన వారందరికీ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే కుంభం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,యూత్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## బాలాజీ నగర్, హౌసింగ్ బోర్డ్ కాలనీలలో టి ఎస్ ఆర్ టి సి బస్సు సర్వీసులు ప్రారంభం

**కూకట్ పల్లి, డిసెంబర్ 11 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్, హౌసింగ్ బోర్డు కాలనీ నుండి గురువారం టీఎస్ ఆర్టీసీ కూకట్ పల్లి బస్ డిపో నూతన బస్సు సర్వీసులు డిపో మేనేజర్ హరి, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత తో కలసి కాలనీ ప్రెసిడెంట్ సాధు ప్రతాప్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ చంద్ర రెడ్డి, జనరల్ సెక్రటరీ రామరాజు, ట్రెజరర్ ఉదయకుమార్, అర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ మూర్తి, వెల్ఫేర్ బోర్డు సభ్యులు శ్రీనివాస్, జనరల్ ఏడీసీ రఘువీర్ బస్ సర్వీసులను ప్రాంభించారు. ఈ బస్ సర్వీస్లు బాలాజీ నగర్ నుండి మెహదీపట్నం, కోటి, గచ్చిబౌలి, సికింద్రాబాద్ వరకు రూట్స్ లో అందుబాటులో ఉంటాయి అని కాలనీ వాసులు సేవలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు.

## తిరుమలగిరి సర్పంచ్ గా ఘన విజయం



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండలంలో గురువారం జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతంగా ముగిశాయి. మండలంలోని తిరుమలగిరి సర్పంచ్ గా ఇండిపెండెంట్ అభ్యర్థి ఇరువురాణి విజయం సాధించారు తన సమీప ప్రత్యర్థి ఇరుగు మాధవి మీద 287 ఓట్ల తేడాతో గెలుపొందారు దీంతో సర్పంచ్ అనుచరులు గ్రామంలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.



## బీజేపీ నేత కుటుంబాన్ని పరామర్శించిన పార్టీ నాయకులు

**- నాగిరెడ్డి కుటుంబానికి సంఘీభావం తెలిపిన బీజేపీ నేతలు రత్నం, వాసుదేవ్ కన్నా తదితరులు**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** ఎల్వర్తి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు ఆశిరెడ్డి గారి నాగిరెడ్డి కుమారుడి అకాల మరణం తరువాత, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు నాగిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలియజేశారు. ఈ గ్రామానికి వచ్చిన బీజేపీ పార్టీ నాయకులు రత్నం మరియు మండల పార్టీ నాయకులు వాసుదేవ్, కన్నా, రాములు గౌడ్ గ్రామ బీజేపీ నాయకులు సత్యనారాయణ, బుచ్చిరెడ్డి ,మోహన్, వినోద్,న గేష్, అమర్,తదితరులు నాగిరెడ్డి గారి నివాసంలో జరిగిన దశదిన కర్మ లో పాల్గొన్నారు. దివంగతుడి చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కుమారుడి మరణం నాగిరెడ్డి కుటుంబానికి తీరని లోటని, ఈ క్లిష్ట సమయంలో పార్టీ అండగా ఉంటుం దని వారికి భరోసా ఇచ్చారు. గ్రామానికి చెందిన స్థానిక బీజేపీ నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు సంఘీభావం తెలిపారు.

## మొక్కలను నాటి ప్రకృతిని కాపాడుకుందాం

**-ట్రినిటీ హైస్కూల్ చైర్మన్ కేవీబీ కృష్ణారావు.డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల**

**చౌటుప్పల్. డిసెంబర్ 11. క్రైమ్ మిర్రర్ :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతిని కాపాడుకుందామని ట్రినిటీ పాఠశాల చైర్మన్ కేవీబీ కృష్ణారావు, డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల లు తెలిపారు. గురువారం చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్ ఐఐటి జోన్ లో చదువుతున్న విద్యార్థుల జన్మదినం సందర్భంగా ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల విద్యార్థులకు మొక్కలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జన్మదినం జరుపుకుంటున్న విద్యార్థులు తోటి విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ మంజుల మాట్లాడుతూ... విద్యార్థులకు చిన్నప్పటి నుండే మొక్కలును నాటి పెంచడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుండే మొక్కలు నాటి చెట్లను పెంచడం వలన మనకు ప్రాణవాయువు, ఆహారము, నీడతో పాటు గాలిని శుభ్రపరచి వాతావరణ చల్లబరుస్తాయని, మానవ మనుగడకు చెట్లు అత్యంత అవసరమని వాటిని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ హై స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణారావు, ఉపాధ్యాయులు అనూష, శ్రీవాణి,రవీందర్, కిరణ్, రజని,స్వరూపారాణి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇందిరా గాంధీపురంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

**అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**



**బాలానగర్, డిసెంబర్ 11 (క్రైమ్ మిర్రర్) :** ఇందిరా గాంధీ పురం లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరాగాంధీ పురంలో రూ. 10 లక్షల నిధులతో రోడ్డు పనులను, రూ.10 లక్షల నిధులతో భూగర్భ డ్రైనేజి పనులను గురువారం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, ఏఈ రాధాకృష్ణ, జలమండలి కాంట్రాక్టర్లు, ఇందిరా గాంధీపురం బస్తి నాయకులతో కలిసి పనులు ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ గతంలో ఇందిరా గాంధీ పురం లో మౌలిక వసతులు అధ్వానంగా ఉండేదని, 10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో మౌలిక వసతులతో పాటు మదర్సా స్కూల్ బిల్డింగ్లను కూడా నిర్మించుకున్నామని అన్నారు. బస్తీలో బస్తీ దవాఖాన ను కూడా ఏర్పాటు చేసుకున్నామని, ఈ చిన్న చిన్న పనులు ఇబ్బందులు తలెత్తడంతో వాటి కూడా నిధులు మంజూరు చేయించుకొని పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. సమస్యలు లేని ఇందిరా గాంధీపురం గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి భిక్షపతి, సయ్యద్ గౌస్, అన్వర్, షౌకత్, అస్మత్, నిసార్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్బెస్టాస్ కాలనీలో టిఎస్ ఆర్ టిసి బస్సు ప్రారంభం





**హర్షం వ్యక్తం చేసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపిన స్థానిక ప్రజలు**

**కూకట్ పల్లి, డిసెంబర్ 11 (క్రైమ్ మిర్రర్):** ప్రజల అవసరం మేరకు అన్ని కాలనీలకు బస్సు నడపాలి అని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలోచనతో కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మందుల శివకుమార్ కూకట్ పల్లి డిపో మేనేజర్ శ్రీ హరి, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత ఆలోచనతో ఆస్బెస్టాస్ కాలనీ నుంచి మెహెదిపట్నం వరకు బస్సు ను గురువారం స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆస్బెస్టాస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేష్, ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణు, కాలనీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హుస్సేన్, జాయింట్ సెక్రెటరీ రఫిక్, కోశాధికారి పుష్ప, మెహరాజ్, నాగరాజు, హకీమ్, సోపాన్ రావు, శంకర్ రావు, ముత్తయ్య, రఘు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం

**దివ్యాంగులకు అన్నదానం నిర్వహించిన పెద్దగొల్ల నాగరాజు, నర్సింహులు**

**కూకట్ పల్లి, డిసెంబర్ 11 (క్రైమ్ మిర్రర్) :** ఐడియల్ కుకట్ పల్లి చెరువు దగ్గర న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ అధినేతలైన వెంకటస్వామి చిరంజీవి ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వందలాది మంది దివ్యాంగులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మునిపల్లి గ్రామానికి చెందిన పెద్దగొల్ల పార్వతమ్మ ఈ మధ్యనే అకాల మరణం చెందారు. వారి ఆత్మ శాంతించాలని వారి జ్ఞాపకార్థంగా వారి కుమారులైన పెద్దగొల్ల నాగరాజు, నరసింహులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా తమతల్లి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం న్యూ శక్తి



దివ్యాంగుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీ నుండి గుర్రం లక్ష్మారెడ్డి

**నోముల మల్లేష్ యాదవ్ సస్పెండ్**

**-పాశం సత్తిరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన గుర్రం లక్ష్మారెడ్డి నోముల మల్లేష్ యాదవ్ లను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి గురువారంవిలేకరులసమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బలపరిచిన దేశబోయిన బాలస్వామిని సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటిస్తూ నామినేషన్ దాఖలు చేశారు.కానీ వారికి వ్యతిరేకంగా గుర్రం లక్ష్మారెడ్డి నోముల మల్లేష్ యాదవ్ ను సర్పంచ్ అభ్యర్థిగా నిలబెడుతూ బాలస్వామి కి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించినందున కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడినట్లు పేర్కొంటూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ నిలబెట్టిన దేశబోయిన బాలస్వామి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు.గుర్రం లక్ష్మారెడ్డికి నోముల మల్లేష్ యాదవ్ కు కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని ఆయన పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలి

**-ఎంపీడీవో బి సందీప్ కుమార్**




**చౌటుప్పల్.డిసెంబర్ 11. క్రైమ్ మిర్రర్:** గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల విధులలో పాల్గొంటున్న ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ పేపర్ ఓటింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని గురువారం చౌటుప్పల్ ఎంపీడీవో బి సందీప్ కుమార్ తెలిపారు. ఈనెల 12,13 వరకు రెండు రోజులు చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు పోస్టల్ బ్యాలెట్ ఉదయం 10:30 నిమిషాల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. ఇట్టి ప్రభుత్వ ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ గురించి వచ్చేటప్పుడు ఉద్యోగి ఎన్నికల విధుల ఆర్డర్ కాపీ, డిక్లరేషన్ ఫామ్ -14, సదరు ఉద్యోగి యొక్క ఐడి కార్డు, ఓటర్ ఐడి కార్డు జిరాక్స్ పత్రములను ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని ఎంపీడీవో తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , పంచాయతీ ఎన్నికలు మొదటి విడతలో భాగంగా చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో కుటుంబ సమేతంగా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు .



# ఘనంగా కాకతీయ నగర్ సౌత్ అండ్ ఈస్ట్ కాలనీ రజతోత్సవ వేడుకలు

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** కాకతీయ నగర్ సౌత్ అండ్ ఈస్ట్ కాలనీ రజతోత్సవ వేడుకలు బుధవారం అసోసియేషన్ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి కాలనీ లో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తన సొంత ఖర్చుతో సి సి టీవీ ఏర్పాటు చేశారని తెలిపారు. కార్పొరేటర్ కే రాజ్యలక్ష్మి సహాయ సహకారలతో కాలనీ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. కాలనీ స్వాగత తోరణం కాలనీవాసులు అయినటువంటి ఏ రవీంద్రనాథ్ సొంత ఖర్చులతో ఏర్పాటు చేసారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా హాజరైన మాజీ ఎం బి సి కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ రజతోత్సవం వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. కాలనీకి కావాల్సిన మౌలిక సదుపాయాలు నాయకులకు అధికారుల దృష్టికి తీసుకువచ్చి అభివృద్ధి చేసుకోవడం ఐక్యమత్యంతో సాధించటం సంతోషకరం, మిగతా కాలనీలో కూడా ఇదేవిధంగా తమ కాలనీ అభివృద్ధి పరచుకోవాలని



అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మల్కాజిగిరి ఇంచార్జ్ బద్దం పరుశురాం రెడ్డి, ఏ. నటరాజన్, కాలనీవాసులు అధ్యక్షులు పి. దశరథ్ , ప్రధాన కార్యదర్శి ఎస్. సీతారాం రావు, ఉపాధ్యక్షులు శ్రీహరి, ఉపాధ్యక్షులు గుత్తి రాంచందర్, సెక్రెటరీ వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, అచ్యుత్ రావు , మోహన్ కుమార్, ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు జె. మంజుల రెడ్డి, ప్రధాన కార్యదర్శి డి. లహరిక, యువత అధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి వికాస్ నేత, మనోజ్ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవ ర్యాలీలు నిర్వ హించిన గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు, అనుచరులు, భర్త పై కేసులు

**30 పోలీస్ యాక్ట్ ఉల్లంఘన, 223 బిఎన్ ఎస్ కింద కేసు నమోదు**

**నిబంధనల అతిక్రమించిన వారి పై చర్యలు**



**ఆదిలాబాద్ క్రైమ్ మిర్రర్** ఇలాంటి అనుమతులు లేకుం డా గ్రామ పంచాయతీ ఎన్నిక ల్లో గెలుపొందిన వారు ర్యాలీ లు, విజయోత్సవాలు నిర్వ హించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఉ ట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ తెలిపారు. ఉ ట్నూర్ మండలం దంతన్ పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అ భ్యర్థి భర్త ముచ్చినేని భూమ న్న, ఆయన అనుచరులు కో మటిరెడ్డి మల్లారెడ్డి, ఇచ్చోడ మండలం నవేగాం పంచాయ తీ సర్పంచ్ అభ్యర్థి ముండే పాండురంగ్, ఆయన అనుచ రులపై కేసులు నమోదు చేసి నట్లు వివరించారు. ఆదిలా బాద్ జిల్లాలో ఆరు మండలా లలో జరిగిన మొదటి విడత గ్రామపంచాయతీ ఎ న్నికలలో గెలుపొందిన అభ్యర్థులు విజ యోత్సవ ర్యాలీలు నిర్వహించ రాదని ఉట్నూర్ అదనపు ఎ స్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ తెలి పారు. కౌంటింగ్ ప్రక్రియలో విజే తలుగా నిలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలనుని ర్వహించిన కారణంగా దంతన్ పల్లి, ఉట్నూర్ మండలం సర్పంచ్ అభ్యర్థి భర్త ముచ్చినేని భూమన్న, అనుచరులు కోమ టిరెడ్డి మల్లారెడ్డి మరికొందరు పై, నవేగాం ఇచ్చోడ మండ లానికి చెందిన గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థి ముండే పాం డు రంగ్ ఆయన అనుచరులు 20 మంది పై 30 పోలీస్ ఆక్ట్ ఉల్లంఘన, 223 బిఎన్ ఎస్ కింద కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

# ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పరిధిలోని గ్రామాలలో సర్పంచ్ ఎన్నికలలో ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు.సర్పంచ్ ఎన్నికల్లో బాగంగా ఆయన బుధవారం మండలంలోని సంగెం, వర్కట్ పల్లి,గొల్లేపల్లి జాలుకాల్వ,నాగారం, వలిగొండ,అక్కంపెల్లి, నాతాళ్ళగూడెం, మాందాపురం, ఎదుల్లగూడెం గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులతో కలిసి ప్రచారం నిర్వహించి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయినా అమలు కానీ హామీలు ఇచ్చి ఏ ఒక్కటి సక్రమంగా నెరవేర్చలేదని అన్నారు.ప్రజా సంక్షేమం పట్టని కాంగ్రెస్ పార్టీ వారికి ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు.బిఆర్ ఎస్ ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయడం లేదని అన్నారు.పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ ఎస్ అభ్యర్థులను అదిక మెజారిటీతో గెలిపించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సురకంటి వెంకట్ రెడ్డి, మొగుళ్ళ శ్రీనివాస్, తుమ్మల వెంకట్ రెడ్డి, పనుమటి మమత నరేందర్ రెడ్డి,పల్సాం రమేష్,కాసుల కృష్ణ, కీసరి రాంరెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.





# సిరికొండ మండలంలో ప్రశాంతంగా సర్పంచ్ ఎన్నికల పోలింగ్ 86 శాతం నమోదు



**సిరికొండ, డిసెంబర్ క్రైమ్ మిర్రర్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో భా గంగా పల్లెపోరు పంచాయతీ మొదటి విడత ప్రశాంతంగా జరిగాయి. మండలం లో ఉన్న 11 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు గట్టి పోలీసు బందో బస్తు మధ్య ఎన్నికలు జరిగా యి మండలం లో ఇదివరకు ఏడు గ్రామ పంచాయతీలకు ఏకగ్రీవ ఎన్నికలు జరగగా గు రువారం మిగిలిన 11 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరి గాయి. పోలింగ్ అన్ని కేంద్రాల్లో ప్రశాంత సాగింది. మండలం లో మొత్తం 86.77 శాతం న మోదైంది. మధ్యాహ్నం నుండి పోలింగ్ ఓట్లు లెక్కింపు (కౌం టింగ్) ప్రారంభించారు. ఈ ఓట్ల లెక్కింపు ఉత్కంఠ భరి తంగా సాగింది. ముందుగా వా ర్డు సభ్యుల ఓట్లు లెక్కింపు జరిపారు. అనంతరం గెలుచు కున్న వార్డు మెంబర్లను ప్రక టించారు. అనంతరం సర్పంచ్ ఓట్లు లెక్కింపు జరిపారు. స ర్పంచ్ ఓట్ల లెక్కింపు ఉత్కంఠ భరితంగా సాగింది.సిరికొండ మండలంలో జరిగిన 11గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో ఎన్నికైన గ్రామ ప్రథమ పౌరుల వివరాలు ఇలా ఉన్నాయి. సిరి కొండ మేజర్ గ్రామ పంచాయ తీ సర్పంచ్ గా బొడ్డు దత్తాత్రి తన సమీప ప్రత్యర్థి మాజీ స ర్పంచ్ ఓరుగంటి పెంటన్న పై అఖండ విజయం సాధించారు. రాంపూర్ (బి) గ్రామ పంచాయ తీ సర్పంచ్ గా పవార్ ప్రవీణ్, పొన్న గ్రామ పంచాయతీ స ర్పంచ్ గా మాజీ ఎంపీ టిసి సభ్యులు సూర్యకాంత్, సుంకి డి సర్పంచ్ గా రాథోడ్ గణప తి, లచ్చింపూర్ (బి) సర్పంచ్ గా కుంరం దీపక్, పోచంపల్లి సర్పంచ్ గా పిట్ల విజయ్ కు మార్, కొండాపూర్ సర్పంచ్ గా పట్టేపు లక్ష్మణ్,ఫకీర్ నాయక్ తండా రాథోడ్ సరోజ, ధర్మ సా గర్ సర్పంచ్ గా జాదవ్ దినేష్, సోన్ పల్లి సర్పంచ్ గా గాయిక్ వాడ్ లక్ష్మి కాంత్, వాయిపేట్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా రాము లు విజయం సాధించా రు. ఈ ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై పుష్ప ఆధ్వర్యంలో గట్టి పోలీసు బం దో భస్తును ఏర్పాటు చేశారు. ఈ బందోబస్తు ఏర్పాట్ల ను ఇచ్చోడ సిఐ పర్యవేక్షించారు.

గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతుండగా జిల్లా కలెక్టర్ రాజశ్రీ షాప్ గురువారం సిరి కొండ మండలంలోని పలు గ్రా మం పంచాయతీలను సంద ర్శించి ఎన్నికలను పరిశీలించారు. మండలం లోని సుంకిడి పోలింగ్ స్టే షన్ ను జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా సందర్శించి ఓటిం గ్ సరళిని పరిశీలించారు.

# మొదటి విడత గ్రామపంచా యతీ ఎన్నికల పోలింగ్ కేంద్రా లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**జిల్లాలో ఆరు మండలాలలో జరిగిన గ్రామపంచాయతీ ఎ న్నికలు**

**166 గ్రామపంచాయతీలలో 938 సిబ్బందితో పటిష్ట బందో బస్తు ప్రక్రియ**

**ఎన్నిక అనంతరం విజయోత్స వ ర్యాలీలు నిర్వహించరాదు**

**ఆదిలాబాద్‌దక్రైమ్ మిర్రర్ :** ఆదిలాబాద్ జిల్లాలో గురువారం జరిగిన మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్ని కలను జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజాన్ పరిశీలించారు. ఇచ్చో డ, సిరికొండ, ఉట్నూర్, ఇంద్ర వెల్లి, గాదిగూడ, నార్నూర్ ఆ రు మండలాలలో మొదటి వి డత గ్రామపంచాయతీ ఎన్నిక లు జరిగిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పరిశీలించారు. ఆరు మండలాలలో ప్రత్యేకంగా డి ఎస్పి స్థాయి అధికారులను ని యమించి ఎన్నికలను పర్యవే క్షించారు. ప్రతి మండలంలోని ప్రతి పోలింగ్ స్టేషన్ లో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయ డం జరిగిందని, ముఖ్యంగా స మస్యాత్మక ప్రాంతాలలో స్పెష ల్ పార్టీ బలగాలచే బందోబస్తు నిర్వహించడం జరిగిందన్నా రు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా ముందస్తు చర్యలు చేప ట్టినట్టు తెలిపారు. విజయోత్స వ ర్యాలీలు నిర్వహించకూడ దని తదుపరి సంబంధిత అధి కారుల అనుమతుల మేరకు నిర్దేశించిన రోజున టపాకాయ లు లేకుండా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించుకోవచ్చు అని తెలిపారు.



# ఓటు హక్కు వినియోగించుకున్న రమేష్ ప్రియదర్శిని మేడి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా తెలంగాణ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ, రిషారియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు రమేష్ మేడి, మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి లు కుటుంబ సభ్యులు ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్ మేడి, శృతి మేడి, విజయలక్ష్మి మేడి లతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం తన స్వగ్రామం వట్టిమర్తి గ్రామంలో గురువారం ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## కొయ్యలగూడెంలో నేడు ఓటరు అవగాహన ర్యాలీ

**-ఎంపీడీఓ బి.సందీప్ కుమార్**

**చౌటుప్పల్.డిసెంబర్ 11. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండల పరిధిలో జరుగు గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు నేడు శు క్రవారం ఉదయం 10 గంటల నుండి చౌటుప్పల్ మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామంలో వాటర్ అవగాహన ర్యాలీ తో పాటు సమావేశం నిర్వహించబడుతుందని ప్రజలు అవగాహన ర్యాలీకి సమావేశమునకు హాజరుకావాలని చౌటుప్పల్ సహాయ జిల్లా ఎన్నికల అధికారి, ఎంపీడీవో బి సందీప్ కుమార్ తెలిపారు.

# సస్పెండ్ చేసే అధికారం నికు లేదు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మమ్ములను సస్పెండ్ చేసే అధికారం నీకు లేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా కొనసాగుతున్న పాశం సత్తిరెడ్డి కనీసం నీవు వార్డు మెంబర్ గెలవలేని వ్యక్తివి మమ్ములను సస్పెండ్ చేసే అధికారం నీకు ఎక్కడిదని అన్నారు. తాను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయాన్ని గుర్తించుకోవాలని అన్నారు.రెడ్ల రేపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తాము ప్రయత్నం చేస్తున్నామని ఆయన అన్నారు.నోముల మల్లేష్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి బహుమానం ఇస్తామని ఆయన అన్నారు. తాము ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీలో పని చేస్తామని అన్నారు.పాశం సత్తిరెడ్డి నీకు చేతనైతే దమ్ము ధైర్యం ఉంటే వార్డు మెంబర్ గా గెలువు సంతోషిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి నోముల మల్లేష్ యాదవ్ శంకర్ పూర్తి ప్యానల్ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ పూర్తి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల (క్రైమ్ మిర్రర్):** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని గురువారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. జిల్లాలోని హాజీపూర్ మండలంలోని దొనబండ, సబ్బెపల్లి గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, పెద్దంపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాలను మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి సందర్శించి ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. మొదటి విడతలో భాగంగా జిల్లాలోని జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలో ఏకగ్రీవం అయిన స్థానాలను మినహాయించి మిగిలిన 81 గ్రామపంచాయతీ సర్పంచ్, 514 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుండగా ఎన్నికల అనంతరం గెలుపొందిన అభ్యర్థులు పదవీ బాధ్యతలు స్వీకరిస్తారన్నారు. మొదటి విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పోలింగ్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో సమర్ధవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. 80.04 శాతం ఓటింగ్ జరిగిందని, జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 14, 17 తేదీలలో జరగనున్న 2వ, 3వ విడతల ఎన్నికలను అధికారులు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి దినోత్సవం కోసం మందమర్రి ఏరియాలో భవ్య ఏర్పాట్లు

**డిసెంబర్ 23 వేడుకలపై జీఎం రాధాకృష్ణ సమీక్ష.**



**మందమర్రి, (క్రైమ్ మిర్రర్):** డిసెంబర్ 23, 2025న జరగనున్న సింగరేణి దినోత్సవ వేడుకలను భవ్యంగా నిర్వహించేందుకు మందమర్రి ఏరియాలో ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మందమర్రి ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని, అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. సింగరేణి హైస్కూల్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న,ఈ కార్యక్రమంలో కంపెనీకి చెందిన వివిధ స్టాల్స్‌తో పాటు భోజన స్టాల్స్,ఆకర్షణీయమైన సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, అలాగే ప్రాంతీయ ప్రజలు కలసి ఈ వేడుకలను విజయవంతం చేయాలని రాధాకృష్ణ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎస్ ఓ టు జీఎం జి ఎల్ ప్రసాద్, ఏరియా ఈ అండ్ ఎం భగవతి,జ ఎస్ కె ఏజెంట్ ఖాదిర్, డీజీఎం పర్సనల్ సిహెచ్ అశోక్, డీజీఎం ఐడి కిరణ్ కుమార్, డివైసీఎంఓ ఏరియా హాస్పిటల్ మధు కుమార్, సివిల్ ఎస్సీ శ్రీధర్, ఎన్విరాన్‌మెంట్ అధికారి వెంకట్ రెడ్డితో పాటు మిగతా ఉన్నతాధికారులు, గని మేనేజర్లు,సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

# ఎఐసీసీ జాతీయ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గే ను కలిసిన మంత్రి ,ఎంపి





**మంచిర్యాల , (క్రైమ్ మిర్రర్):** ఎఐసీసీ జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పటు , రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణలు కూడా మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సంక్షేమానికి ప్రభుత్వముచే అమలు చేస్తున్న పథకాలు, భవిష్యత్ అభివృద్ధి దిశలో ప్రణాళికలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. తెలంగాణ ప్రగతి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఖర్గే అభినందిస్తూ, రాష్ట్ర సమగ్ర అభివృద్ధిపై మరింత ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజల అంచనాలను నిలబెట్టే పారదర్శక, ప్రజాకేంద్రీకృత పాలన కొనసాగిస్తూ తెలంగాణను దేశంలో ఒక మోడల్ స్టేట్‌గా తీర్చిదిద్దాలని ఖర్గే మార్గదర్శకాలు అందించారు.

# కారు కంచుకోట బద్దలు

**ఇచ్చోడ, (క్రైమ్ మిర్రర్):** ఎన్నో ఏళ్లుగా బిఆర్ఎస్ కంచు కోటగా ఉన్న ఇచ్చోడ మండ లం ముక్రా( కె) గ్రామ పంచా యతీ పై కాషాయ జెండా ఎగర వేసింది. హోరాహోరిగా సాగిన పోరులో సర్పంచ్ గా బిజెపి మద్దతు దారు జైపాల్ ఘన వి జయం సాధించి సత్తా చాటా రు. అదేవిదంగా వార్డు స్థానా లోనూ జోరు కొనసాగించిన బిజేపి ఉపసర్పంచ్ స్థానం కై వసం చేసుకుంది. ఉపసర్పంచ్ గా పవార్ బాలాజీ ఎన్నిక య్యారు. ఈ సందర్బంగా నూ తన పాలక వర్గాన్ని గ్రామస్తు లు శుభాకాంక్షలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

## విజయోత్సవ ర్యాలీలు నిర్వ హించిన నర్సాపూర్ గ్రామ గెలుపొందిన ఉప సర్పంచ్ అభ్యర్థి, అనుచరుల పై కేసు నమోదు

**30 పోలీస్ యాక్ట్ ఉల్లంఘున, 223 బిఎన్ ఎస్ కింద కేసు నమోదు**

**నిబంధనల అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవు**

**ఇచ్చోడ మండలం నర్సాపూర్ గ్రామంలో ఉపసర్పంచ్ కార్తీక్ ముండై గెలిచిన సందర్భంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహిం చిన అనుచరులపై కేసు నమోదు ఇచ్చోడ ఎస్హెచ్ఓ సీఐ బండారి రాజు**

**ఆదిలాబాద్ (క్రైమ్ మిర్రర్):** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లో జరుగుతున్న మొదటి విడత గ్రామపంచా యతీ ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ర్యా లీలో నిర్వహించరాదని ఇచ్చో డ ఎస్హెచ్ఓ సీఐ బండారి రాజు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ త దుపరి విజేతలుగా నిలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యా లీలను నిర్వహించిన కారణం గా నర్సాపూర్ గ్రామం ఇచ్చోడ మండలానికి చెందిన గెలుపొం దిన ఉప సర్పంచ్ అభ్యర్థి ముండే కార్తీక్,గుండె సాయి హరి, ముస్లె కేర్బా, సిదాం జం గు, జుగ్నాక్ కృష్ణ, ఇంకా 20 మంది పై 30 పోలీస్ ఆక్ట్ ఉల్లం ఘన, 223 బి ఎన్ ఎస్ కింద కేసు నమోదు చేయడం జరి గిందని తెలిపారు. మరి ఎవరై నా ఇచ్చోడ మండలాలలో నిబంధనలకు విరుద్ధంగా ర్యా లీలను నిర్వహించిన వారిపై కేసులను నమోదు చేయబడ తాయని హెచ్చరించారు. విజ యాల అనంతరం టపాకాయ లను వెలిగించరాదని తెలిపా రు. విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు చేయడం నిషే ధం. గెలుపొందిన అభ్యర్థులు అనంతరం సంబంధిత అధి కారుల వద్ద సరైన నిర్దేశిత రోజున అనుమతులు తీసు కొని రాలీలను నిర్వహిం చవ చ్చని తెలిపారు.

## సింగరేణి సంఘాల వైఫల్యంతో మెడికల్ బోర్డు నిలిచింది: రియాజ్ హైమద్.

**మందమర్రి, (క్రైమ్ మిర్రర్):** సింగరేణి సంస్థ నూతన గనులు ప్రారంభించడంలో యాజమాన్యం అలసత్వం ప్రదర్శించడం, పది నెలలుగా మెడికల్ ఇన్వాలిడేషన్ నిలిచిపోవడం గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల వైఫల్యమేనని హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ రియాజ్ హైమద్ విమర్శించారు.మందమర్రి ఏరియాలో యువ కార్మికులు హెచ్ఎంఎస్‌లో చేరిన సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రెండు సంవత్సరాలుగా కొత్త గని ప్రారంభించకపోవడం, భూగర్భ గనుల మూసివేత వల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ప్రాంతీయ వ్యాపారాలు, చిన్న పరిశ్రమలు సైతం ఉద్యోగులపై ఆధారపడే పరిస్థితి ఉండడంతో గనుల తగ్గింపు పెద్ద సమస్యగా మారుతోంది.హూగర్భ గనులను మూసి ఓపెన్ కాస్ట్‌లుగా మార్చడం సింగరేణి భవిష్యత్తుకు ప్రమాదమని తెలిపారు.ఓపెన్ కాస్ట్‌ల వల్ల వ్యవసాయం దెబ్బతింటోందని, స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా ప్రైవేటు కార్మికులను కొనసాగిస్తున్న యాజమాన్యం కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడుతోందని అన్నారు.గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల కాలపరిమితి ముగిస్తునందున వెంటనే ఎన్నికలు నిర్వహించాలని రియాజ్ హైమద్ డిమాండ్ చేశారు. సింగరేణి పరిరక్షణ కోసం యువ కార్మికులు హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తిప్పారపు సారయ్య, పార్వతి రాజిరెడ్డి, జే. శ్రీనివాస్, ఎర్ర శ్రీనివాసరెడ్డి తదితర నాయకులు, యువ కార్మికులు పాల్గొన్నారు.